# న్యూ యార్క్ లో BRICS విదేశాంగ మంత్రుల సమావేశము (సెప్టెంబర్ 29, 2015)

సెప్టెంబర్ 30, 2015

ఐక్య రాజ్య సమితి ఏర్పడిన 70 వ జయంతిని మరియు రెండవ ప్రపంచ యుద్ధ అంతానికి గుర్తుగా న్యూ యార్క్ లో జరుగుతున్న 70 వ ఐక్య రాజ్య సమితి సాధారణ సభ సైడ్ లైన్స్ లో BRICS విదేశాంగ మంత్రులు తమ రెగ్యులర్ సమావేశమును 29 సెప్టెంబర్, 2015 న నిర్వహించారు.

దేశ స్వేచ్ఛ కై మరియు సైనికవాదానికి మరియు ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడిన వారందరికి మంత్రులు తమ నివాళులర్పించారు.

ఉఫ్స సదస్సు ప్రకటనలో చెప్పిన విధముగా UN చార్టర్ సూత్రాలపై మరియు ప్రయోజనాలపై అధారపడిన ఒక సహేతుకమైన మరియు సమతుల్యమైన అంతర్జాతీయ క్రమము కొరకు సహకరించాలన్న తమ ఆకాంక్షను మంత్రులు పునరుద్ఘాటించారు. 2005 వరల్డ్ సమ్మిట్ ఔట్ కం డాక్యుమెంట్ ను వారు గుర్తుచేసుకొన్నారు. మెరుగైన ప్రాతినిధ్యం కొరకు మరియు సమర్ధవంతంగా అవడం కొరకు ఐక్య రాజ్య సమితి మరియు దాని భద్రత మండలి యొక్క సమగ్రమైన సంస్కరణ అవసరాన్ని వారు పునర్నిర్ధారించారు.

మంత్రులు ప్రస్తుత ప్రపంచ ఆర్ధిక పరిస్థితిని పోకడలను చర్చించారు. వారు ప్రపంచ ఆర్ధిక వ్యవస్థకు BRICS దేశాలు ఇస్తున్న చెప్పుకోదగిన సహకారాన్ని గుర్తిస్తున్నారు మరియు వాటి ఆర్ధిక అవకాశాలపై పూర్తి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. విశ్వ వృద్ధి ని వేగవంతం చేసేందుకు నిర్ణయాత్మకమైన మరియు సమర్ధవంతమైన చర్యల ప్రాముఖ్యతని వారు హైలైట్ చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలు మరియు అసక్తులకు అనుగుణంగా ప్రపంచ ఆర్ధిక వ్యవస్థ నిర్వహణ ను సంస్కరించే విషయములో చర్యగా IMF సంస్కరణను త్వరగా అనుమతించాల్సిన అవసరాన్ని వారు పునరుద్ఘాటించారు.

విధాన సమన్వయం, BRICS ఆర్ధిక భాగస్వామ్య వ్యూహం సమయ ప్రకారం అమలు మరియు న్యూ డెవలప్మెంట్ బాంక్ ఇంకా దాని ఆఫ్రికన్ ప్రాంత కేంద్రం యొక్క పూర్తి స్థాయి పనితీరు ద్వారా

వీలయ్యే దగ్గరి ఆర్థిక మరియు వాణిజ్య సహకారము యొక్క ప్రాముఖ్యతను వారు నొక్కి వక్కాణించారు.

ఈ సంవత్సరము ఆఖరులో జరగనున్న COP21 లో విజయవంతమైన ఫలితాలకు మంత్రులు తమ పూర్తి మద్దతు తెలిపారు. 2020 తరువాత కాలానికై UNFCCC సూత్రాలకు మరియు నిభందనలకు అనుగుణంగా వుంటూ చట్టపరమైన శక్తి తో వుండే ఓ సమగ్ర, సమతుల్య మరియు నిష్పక్షపాతమైన అంగీకారాన్ని పారదర్శకమైన మరియు అందరినీ కలుపుకున్న చర్చ ప్రక్రియ ద్వారా సాధించాలని వారు కోరారు.

స్థిరతను మరియు భద్రత కు భంగము కల్పిస్తూ మరియు తీవ్రవాద కార్యకలాపాలు పెరిగే అవకాశాలిస్తూ, అనేక ప్రాంతాల్లో వలస తరంగాలకు కారణమౌతున్న సంఘర్షణల కొనసాగింపుపై వారు ఆందోళన వ్యక్తం చేశారు.

రిపబ్లిక్ ఆఫ్ ఇరాక్ మరియు సిరియన్ అరబ్ రిపబ్లిక్ లోని చాలా ప్రాంతాలను నియంత్రిస్తున్న అతివాద సంస్థల తీవ్రవాద కార్యకలాపాలు మిడిల్ ఈస్ట్ లోని అన్నీ దేశాలకె కాకుండా అంతర్జాతీయ సమూహానికి కూడా ప్రత్యక్ష ముప్పని వారు గమనించారు.

తీవ్రవాదం యొక్క అన్నీ రూపాలు మరియు అవతారములపై తమ తీవ్ర ఖండనను మంత్రులు పునరుద్ఘాటించారు మరియు తీవ్రవాదాన్ని సమర్ధవంతముగా పోరాడటానికి ఓ సమగ్ర విధానం అవసరమన్న తమ గట్టి నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

UN గొడుగులో, తీవ్రవాదాన్ని అరికట్టేందుకు, గట్టి అంతర్జాతీయ చట్టం పై ఆధారితమైన సమిష్టి చర్యలకై మంత్రులు కోరారు.

జూన్ 30, 2012 న జారీ అయిన జినేవా కమ్యూనిక్ ఆధారముగా సిరియా సంఘర్షణ పై జరుగుతున్న రాజనైతిక పరిష్కార ప్రక్రియ కు మద్దతు కొనసాగించవలసిన అవసరాన్ని మంత్రులు నొక్కి చెప్పారు.

ఆఫ్రికా లోని సంఘర్షణలను పరిష్కరించటానికి ఆఫ్రికా చేస్తున్న కృషిని మంత్రులు స్వాగతించారు. ఆఫ్రికా ఖండములో శాంతి మరియు స్థిరత్వాన్ని నిలిపి వుంచడములో ఆఫ్రికన్ పీస్ అండ్ సెక్యూరిటి ఆర్కిటెక్చర్ ఫ్రేమ్ వర్క్ క్రింద ఏర్పడనున్న ఆఫ్రికన్ స్టాండ్-బై ఫోర్స్ మరియు ఆఫ్రికన్ కెపాసిటీ ఫర్ ఇమీడియట్ రెస్పాన్స్ టు క్రిసిస్ లకు ముఖ్యమైన భూమిక మరియు శక్తి వుందని వారు నమ్ముతున్నారు.

ఉక్రయిన్ లోని పరిస్తితి పై మంత్రులు తమ తీవ్ర ఆందోళనను పునరుద్ఘాటించారు. ఈ సంఘర్షణకు సైనిక పరిష్కారం లేదని మరియు అందరినీ కలుపుకుని చేసిన రాజనైతిక చర్చల ద్వారానే సయోధ్య సాధ్యం అని వారు నొక్కి వక్కాణించారు. ఫిబ్రవరి 2015 లో ఆమోదించబడిన మిన్స్క్ అంగీకారాల లోని నిభందనలను ఒప్పుకోవాల్సిందిగా అన్నీ వర్గాలను మంత్రులు కోరారు. ప్రస్తుతం వున్న కాల్పుల విరమణ ను పాటించవలసిందిగా మరియు అది కొనసాగేలా చూడవలసిందిగా వారు అన్నీ వర్గాలను కోరారు.

70 UN సాధారణ సభ సమావేశములో తాము తీసుకొనే చొరవ పై పరస్పర మద్దతు అవకాశాలను సభ్యులు చర్చించారు.

ఉఫా లో VII BRICS సదస్సును నిర్వహించినందుకు రష్యాను మంత్రులు అభినందించారు మరియు ఉఫా కార్యాచరణ ప్రణాళి అమలు లో సాధించిన పురోగతి పై సంతృప్తి వ్యక్తం చేశారు.

భారత విదేశాంగ మంత్రి VIII BRICS సదస్సు కై జరుగుతున్న ఏర్పాట్లను సభ్యులకు వివరించారు.

న్యూ యార్క్
సెప్టెంబర్ 29, 2015